# తార రాలింది

అమ్మ పెట్టిన బువ్వ తిని, మేడ మీదికొచ్చింది ఓ చిట్టిపాప. మేడమీద చక్కని, చల్లని, తెల్లటి వెన్నెల కాస్తున్నది. ఆ తెల్లని వెన్నెట్లో పాపకోసం నందివర్ధని పువ్వువంటి తెల్లటి దుప్పటిపరచి పక్క అమర్చింది వాళ్ళమ్మ ఆ పక్కమీద ఏ కాలు ముందు పెట్టాలో అన్న సందేహం వచ్చింది పాపకు ఆ తరువాత మరోక పెద్ద భయం కలిగింది. పాలలా తెల్లగా వున్న దుప్పటిమీద కాళ్ళుపెడితే మరకలై మాసి పోతుందేమో— తన కాళ్ళని చక్కగా మట్టి వదిలేటట్లు దులుపుకుని, గుడ్డతో తుడుచుకొని మీద కాలు పెట్టింది మరక లేమీ కాకుండా వుండటం చూచి సంతోషించింది

పక్కమీద వెల్లికిలాపడుకుని ఆకాశానికేసి చూచింది వెన్నెల్లో పాపకళ్లు తళతళ మెరిసినయి. స్వచ్ఛంగా, నీలంగా ఉన్న ఆకాశము పెండ్లి పందిరిలా వున్నది. తారలన్నీ అతికినపూలల్లేవున్నయి ఆ తారల్లో చంద్రుడు చిన్నచిన్న చేమంతుల్లో పెద్ద కలువపూవులా ఉన్నాడు అందంగాఉన్నదాకాశం. ఆనందంగా చూస్తున్నది పాప.

అలా ఆకాశాన్ని సంతోషంగా చూస్తుంటే, ఓ మూల, తళుకు తళుక్కుమంటూ ఒక తార కనిపించింది. ఆ తారను చూడగానే, ఆమెతో స్నేహం చేసుకోవాలనిపించింది పాపకు వెంటనే పిలిచింది. తారకూడ పాపవైపే చూస్తున్నది అందువల్ల పాప పిలుపును వెంటనే అందుకున్నది పాపను చూస్తేనే ముచ్చటగా వుంటుంది పాపతో మాట్లాడితేనో—ఎంతో బాగుంటుంది ఇలా అనుకుని తార జాలి కళ్ళతో మెరిసిపోయేలా పక్కున నవ్వింది తెల్లటి ఆమె పళ్ళవరస,

**మూర్తి**

చంద్రుడి వెన్నెల్లో వింతగా మెరిసింది పూవుల పరిమళంలా ప్రయాణము చేసి ఆ మెఱుపు పాపను చేరి ఆమెకు గిలిగింతలు పెట్టింది తార పంపిన సందేశమర్థమై పాప కిలకిలా నవ్వింది

పాపదగ్గరకు రావాలని తారకెంతో తహతహగా వున్నది కాని ఏం చేస్తుంది? భర్తనడిగి వెళ్ళాలి తన భర్త ఎంతో దూరంలో ఉన్నాడు ఎన్నాళ్ళకొస్తాడో తన దగ్గరకు? ఆమెభర్త ఎవరో కాదు-చంద్రుడే మనకు చల్లని వెన్నెల నిచ్చే చంద్రుడే నీళ్ళమీద బంతి పువ్వులా, ఆకాశంలో తిరిగే చంద్రుడే.

చంద్రుడికి కొన్ని లక్షల భార్యలు రోజుకి కొన్ని వందల కంటె ఎక్కువమందిని చూచి పరామర్శించటాని కాయనకు వ్యవధి చాలదు కాని ఎప్పుడో ఒకప్పుడు అందరినీ చూడక మానడు జాలి గలవాడు, మంచివాడూ కనుక, భేదభావం లేకుండా, అందరినీ అనురాగంతో, సమానంగా చూస్తాడు. అతనికోసం ఎవ్వరూ పరుగెత్తుకు రాకూడదు ఇది ఆయన కఠిన శాసనం. ఎవరికి వారు తనవంతు వచ్చేదాకా ఆగి వుండాలి తాను దగ్గరలేని కాలంలో బాధ కలుగకుండా తనకు సందేశాలు పంపుతూ, తనను చూడటానికి వీలుగా, అందరికి గాజుమేడలు కట్టించాడు. అందువల్ల భార్యలందరూ ప్రతిక్షణం ఆయన ఉనికిని తెలుసుకోవచ్చు

అందరిలాగే తార మందిరం కూడ గాజుదే పాపదగ్గరకు పోవాలన్న ఉత్సాహంతో ఆమె భర్త కోసం వేచి వుండలేక పోతున్నది. ఎంతసేపు కాచుకున్నా చంద్రుడు తన సమీపానికి రావటం లేదు. విసుగెత్తిపోయింది తలుపులు బ్రద్దలు కొట్టి బయటపడదామా,


# ★ తారరాలింది ★

అనుకున్నది కాని ఆమె గాజు కంటె సున్నితం గాజును కొడితే ఆమె చేయి కందిపోతుంది బాధకు వెరిచి, ఆ ప్రయత్నాన్ని విరమించుకున్నది

ఏమిచేయాలో తోచక తన్నుకుంటూ ఉంటే ఆమె బుర్రలో తళుక్కుమన్నట్లు ఆలోచన ఒకటి మెరిసింది తనవద్ద నేవున్న చంద్ర కిరణాన్ని రాయబారిగాపంపి, తన కోరికను విన్నవించుకుందామని నిశ్చయించుకున్నది తన బుద్ధి వికాసానికి ఎంతో సంతోషించింది నిమిషాలమీద లేఖ పూర్తిచేసింది ఎంతో ప్రాధేయపడుతూ వ్రాసింది తప్పక భర్త అనుమతి లభిసుందన్న ఉత్సాహంతో, వరదలా పొంగుతున్న సంతోషంతో, పులకించే శరీరంతో పిలుద్దామని లేచింది— ఎవర్ని పిలుద్దామనీ — చంద్ర కిరణాన్ని.

కాని - ఏముంది - ఆమెశరీరం పులకలువదిలి, మంచులా గడ్డకట్టుకుపోయింది సంతోషమంతా చచ్చిపోయింది ఆమె చేతిలో లేఖ అంతకుముందే జారిపోయింది విచారంగా కూలబడి పోయింది. అంతఃపుర మంతా ఒక్కసారిగా చీకటైపోయింది తన శరీరపు బంగారుకాంతివల్ల ఇల్లు నాలుగు మూలలా కనిపిస్తున్నది క్రింద పాపకూడ కనిపిస్తున్నది—అంతే కాని తనభర్త చంద్రుడు కనబడటం లేదు ఆయనకూ తనకూ మధ్య భూతంవంటి మేఘం అడ్డువచ్చింది తారకు భయమేసింది వణికిపోయింది మేఘుడు చంద్రుణ్ణి మ్రింగకుండా ఉంటే చాలునని వేయి దేవుళ్ళకి మ్రొక్కుకున్నది

క్రిందికి చూచింది పాపకళ్ళలో ఆందోళన పరికించింది ఆమెకు


57 ఏళ్లగా ఖ్యాతి గాంచినది.

లోధ్రలో హానికరమైన వేవీ లేవు. సుఖప్రదమైన జీవితానికి ఆరోగ్యాన్ని చేకూర్చడానికి అది గట్టి మందు. కెమిస్టు లందరి వద్ద దొరుకుతుంది.

లోధ్ర స్త్రీల దివ్యౌషధం

కేసరి కుటీరం ప్రైవేట్ లిమిటెడ్
రాయపేట - మదరాసు - 14.




ఆంధ్ర రాష్ట్రమునకు ఏజెంట్లు
సీతారామ్ జనరల్ స్టోర్సు, మెయిన్ రోడ్, విజయవాడ.

## హోటలు బిల్లు!

ఒక మందులకంపెనీ, ఒక ఉద్యోగిని ప్రత్యేకం పదిఊళ్ళ పర్యటనకు పంపించింది ఆ ఉద్యోగి తిరిగివచ్చాక, తనకు అయిన ఖర్చులు పద్దువేసి యజమానికి చూపించాడు. యజమాని ఆ జాబితాను ఒక్కక్షణం చూచాడు

"ఈ పెద్ద మొత్తాలు ఏవిటి?" అన్నాడు

"అవాండి అవి హోటలు బిల్లు లన్నమాట"

"అలాగాండి. బాగుంది కాని, ఇంక హోటళ్లు కొనకండి కొన్నవి చాలు" అన్నాడు యజమాని

## డార్విన్ సిద్ధాంత పరిణామం

ఇంకో రెండువేల సంవత్సరాలకు మానవుల కథాకమామీషూ ఎంత మారిపోతుందో బహుశా ఆరోజున, శాస్త్రజ్ఞులంతా కలసి, "మనమందరం మానవుడి అంశం గలవాళ్లమే. మన శరీరమే క్రమంగా పరిణామాలు చెంది ఈ స్వరూపం ధరించింది" అని ఒక సిద్ధాంతాన్ని గట్టిగా స్థాపించడం జరుగవచ్చు

మరింత దిగులేసింది తనభర్తవున్న దిశకేసి చూచింది. మేఘుడి శరీరపు టంచులు తెల్లగా ఉన్నాయి కొంత ధైర్యం చిక్కింది నల్లటిభూతాన్ని కూడ తెలుపు చేయగలిగిన తన చంద్రుడి శరీర లావణ్యాన్ని, శక్తిని తలుచుకుని మురిసిపోయింది

తిరిగి క్రిందికి చూచింది పాప ఒంటరిగా కూర్చున్నది. తారకు జాలి వేసింది తనకూ, తనభర్తకూ మధ్య నిలిచిన పెనుభూతాన్ని తన పాతివ్రత్య మహిమచూపి దండించాలనుకున్నది కళ్లురిమి చూచింది నేత్రాలు నిప్పులు కక్కినయి తీగెలా సాగి మేఘుడి గుండెలు చీల్చినయి మేఘు డుగ్రుడైనాడు తన శరీరాన్ని పెంచాడు భూనభోంతరాళం దద్దరిల్లేటట్లు గర్జించాడు వణికిపోయింది తార పెనుగాలికి తూలిపోయే లతలా కంపించింది ఇప్పుడామెకు భర్తఛాయలు కూడ కనిపించటం లేదు భయం జాస్తి అయింది ఏడుపొచ్చింది భోరుమని ఏడ్చింది ఆమె కన్నీళ్లు భూమిమీద వాగులు, నదులుగా ప్రవహించినయి మేడమీది పాప మీదకూడ పడ్డయి పాప భయపడి లోపలి కెళ్ళిపోయింది

ఏడ్చి, ఏడ్చి తార తూలి రాలిపోయింది ఇదంతాచూసి మేఘుడు జాలిపడ్డాడు తార లాగానే తన ధనమే పోయినట్లు బాధపడ్డాడు ఏడ్చిఏడ్చి తానే నీరైపోయి, అంతరించిపోయాడు.

రాలిన తార ఎక్కడపడ్డదో___ ఎవరికీ తెలియదు పాప మరునాడు తారకోసం చూసింది ఎక్కడా కనపడ లేదు ఎప్పుడో తన స్నేహితురాలు తనకు కనిపిస్తుందనే నమ్మకంతో ఎదురుచూచి, చూచి పాప పెద్దదైంది కొన్నాళ్ళకి అంతా మరిచిపోయింది

కాని పాపం - చంద్రుడు మాత్రం తనతారకోసం యిప్పటికీ వెతుకుతూనే వున్నాడు. ★




సర్వ గర్భాశయ వ్యాధులను పూర్తిగా పోగొట్టి ఆరోగ్యమును సంతానమునుకలుగజేయును అన్ని చోట్లదొరకును సీసా రు 2/8

కృష్ణా లేబరేటరీ, బెజవాడ

కలవరపడు స్త్రీలకు



"కుమారి" (మాత్రలు) మరువకండి మీ ఆరోగ్యం రక్షించును చింతఅనవసరం

౹ (సాదా) రు ౪/-
(స్పెషల్) ౨/-
(ఎస్ట్రాక్ స్పెషల్) ౮/-
పోస్టేజి ప్యాకింగ్ ప్రత్యేకం

Mrs P Devee, F D S (AP) Calcutta 40.
స్టాకిస్టు Indo Medical supplies
No 3 Pauliappan st, Seven wells
Madras 1

